నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
బుధవారం జనవరి 17, 2024 www.navatelangana.com

బహుమతుల ప్రదానం



బాలానగర్ : మండలంలోని పెద్దయపల్లి, శేరిగూడ గ్రామంలో నాలుగు రోజుల పాటు జరిగిన, ఎస్ పీ ఎల్ -3 క్రికెట్ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు మంగళవారం కేకేఆర్ జట్టుపై ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందింది. గెలిచిన జట్టు కెప్టెన్ ఎస్ ఎస్, సర్పంచ్ శంకర్చతుల మీదుగా షీల్డ్ ను అందజేశారు. గెలిచిన జట్టుకు నగదు బహుమతి గా రూ. 15000/-, ఓడిన జట్టు కెప్టెన్ ఫసి, రూ. లు 10,000/- హరి ఓం కంపెని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేణు, సమీఉల్లా, యువ కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి, రఫీ, గ్రామ ముఖ్యులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

45 రోజులు కృష్ణానది వంతెన మూసివేత : ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్ నగర్ : కృష్ణా నది వంతెన మరమ్మతులు దృష్ట్యా 17 జనవరి, 2024 (బుధవారం) నుంచి 45 రోజుల వరకు మూసి వేస్తున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి 167, కృష్ణా మండలం నారాయణపేట జిల్లా వద్ద ఉన్న బ్రిడ్జీ మరమ్మతులు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు ఉందని తెలిపారు. దిగువ పేర్కొన్న విధంగా ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ నుంచి రాయచూరు వాహనదారులు జడ్చర్ల, భూత్‌పూర్, అడ్డకల్, కొత్తకోట, పెబ్బేరు, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, గద్వాల్ టౌన్, ధరూర్, రాయచూర్ మీదుగా రాయచూర్ వెళ్లవచ్చని సూచించారు. నాగర్ కర్నూల్ నుంచి రాయచూర్: వాహనదారులు బిజినేపల్లి, భూత్‌పూర్, అడ్డకల్, కొత్తకోట, పెబ్బాయిరు, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, గద్వాల్ టౌన్, ధరూర్, రాయచూర్ మీదుగా రాయచూర్ వెళ్లాలని తెలిపారు. మహబూబ్‌నగర్ నుంచి రాయచూర్ వాహనదారులు మహబూబ్‌నగర్‌టౌన్, భూత్‌పూర్, అడ్డకల్, కొత్తకోట, పెబ్బైర్, ఎర్రవల్లి ఎక్స్‌రోడ్, గద్వాల్ టౌన్, ధరూర్, రాయచూర్ మీదుగా రాయచూర్ వెళ్లాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు సహకరించాలని కోరారు.



క్రీడా స్ఫూర్తిని కొనసాగించండి : ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ : క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ క్రీడా మైదానం లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫాస్ట్ 5 సీనియర్ నేషనల్ నెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపు, ఓటములు సర్వసాధారణం అని , అవే మన శక్తి సామర్థ్యాలను నిర్ణయించవని చెప్పారు. ఫైనల్ లో గెలిచిన హరియాన జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. రెండో స్థానంలో నిలిచిన తెలంగాణ జట్టును అభినందిస్తూ, ఇంకా కఠోరమైన శ్రమ చేయాలని సూచించారు. జాతీయ స్థాయి లో మహబూబ్ నగర్ లో నెట్ బాల్ చాంపియన్ షిప్‌ను నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అన్నివిధాలా సహకరిస్తుంది అని, నావంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ గారు, జాతీయ నెట్ బాల్ కార్యదర్శి విజయేంధర్ సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు విక్రం ఆదిత్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాజాఖాన్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్ మోయిన్ అలి, ప్రవీణ్ , పసుల రాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లెలకు పాకిన 'వెంచర్లు'

- జాతీయ రహదారి ఇరువైపుల ఎకరం నాలుగు కోట్లు
- రోజురోజుకు తగ్గుతున్న వ్యవసాయం



బాలానగర్ : గ్రామం చుట్టూ పంటపొలాలలో వెంచర్ల ఏర్పాటుతో తగ్గుతున్న వ్యవసాయం. వ్యవసాయానికి సంబంధించిన పంట పొలాలను పల్లె గ్రామాలలో ఎకరాకు కోటిన్నర పెట్టి ఎకరం కొని రూ.3వేలకు గజం చొప్పున ప్లాట్లను విక్రయిస్తున్నారు. మధ్య దళారులు ప్రతి ఆదివారం వెంచర్లలో టెంట్లు వేసి వెంచర్లో ప్లాట్లు కొనాలని వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేస్తున్న ఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ ఉమ్మడి మండలంలో జాతీయ రహదారిపై ఎకరాలు భూమి నాలుగు కోట్లకు కొని పెంచాలని ఏర్పాటు చేస్తున్నారు. పల్లెల్లో కోటిన్నరకు ఎకరా కొని ప్లాట్లలో గజం రూ.3000 చొప్పున విక్రయిస్తున్నారు. దీంతో సాగు చేసే భూములన్ని వెంచర్‌గా మారుతుండటం గమనార్హం. వెంచర్లలో పంచాయతీకి దాల్చిన స్థలం కూడా మధ్య దళారులు అమ్ముకొని వెళ్లిపోతున్నారు. రాను రాను వ్యవసాయం తగ్గిపోతుండటంతో మూగజీవాల సైతం వెంచర్ల చుట్టూ మేత కోసం తిరుగుతూ దర్శనమిస్తున్నాయి. వెంచర్ ఏర్పాటు చేసి చుట్టూ బౌండింగ్ చేయటంతో చెట్లు పెంచడం తమ తమ సంబంధించినవి వెంచర్ యజమానులు అధిక ధరకు ఇస్తున్నారు.

వెంచర్లలో పంచాయతీ స్థలాన్ని పంచాయతీకి కేటాయించాల్సిందే : ఎమ్మెల్యే

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనరుద్ రెడ్డి ఈ నెల 12వ తేదీన రాజాపూర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంచర్లలో గ్రామపంచాయతీకి రావలసిన వాటా గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటలు , శిఖం భూములు సర్వే చేయాల్సిందిగా మండల రెవెన్యూ శాఖను ఆదేశించారు. ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలలో మట్టి తొలగించడానికి పర్మిషన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. లేని పక్షంలో అక్రమంగా తరలిస్తున్న మట్టి వ్యాపారులపై కేసులు నమోదు చేయాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ భూములకు ఎవరూ చుట్టాలు కారు.. ప్రభుత్వ భూమి ప్రభుత్వానికే ఉండాలని సర్వసభ్య సమావేశంలో అన్నారు. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు

బాలానగర్ : నిత్యావసర వస్తువుల ధరలు వీపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు కొని , తినలేని పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండుగ సంబురాలు ఘనంగా జరుపుకునేందుకు పట్టణాలకు వెళ్లిన వలస కూలీలు, ఉద్యోగస్తులు, కార్మికులు తమ తమ గ్రామాలకు చేరుకున్నారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురిసి పంటలు అధికంగా పండుతాయని ఆశించి నిపుణులతో పంటలను సాగు చేశారు. కానీ వర్షాలు ఆశించినంత కురువకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు ఆడపదడపగా వ్యవసాయం చేసినప్పటికీ పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో చేసిన అప్పులు తీరక అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ చేతిలో చిల్లిగా లేకపోవడంతో పట్నం వెళ్లిన వారు తెచ్చిన డబ్బులతోనే సంక్రాంతి పండుగను జరుపుకోవాల్సి వచ్చిందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరగడంతో అనేకమంది తక్కువ మోతాదులో వస్తువులను కొనుగోలు చేయాల్సి వచ్చిందని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పు, ఉప్పు, నూనె తదితర వస్తువుల ధరలు పెరగడంతో పాటు మాంసం ధరలు కూడా పెరగడంతో అరకొరగా సంక్రాంతి సంబురాలు జరుపుకోవాల్సి వచ్చిందని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ సంక్రాంతి పండుగకు మద్యం ధరలు కూడా అధికంగా పెంచడంతో మందుబాబులు తక్కువ మోతాదులో కొనుగోలు చేసిసరిపెట్టుకోవాల్సి వచ్చిందని మందుబాబులు పేర్కొంటున్నారు.



పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు..
జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సూదిని జైపాల్ రెడ్డి పేరును పెట్టాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్రమంత్రి మహబూబ్ నగర్ బిడ్డ సూదిని జైపాల్ రెడ్డి 82 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ జైపాల్ రెడ్డి గొప్ప రాజనీతిజ్ఞుడు అని, సమయస్ఫూర్తిని కలిగిన వారని ఆయన సేవలను కొనియాడారు. చిన్నపిల్లలు మొదలు పండు ముసలి వరకు అభిమానించే తెలంగాణ ఉద్యమ నాయకుడు జైపాల్‌రెడ్డి అని అన్నారు, నాడు కేసీఆర్ కు ఎన్నోసార్లు సమయస్ఫూర్తి తో సహాయం అందిస్తూనే, తెర వెనుక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసారని, పట్టుబట్టి నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే వరకే కాదు బిల్లు ఆమోదం పొందే వరకు వారు కృషి చేశారని చెప్పారు. మహబూబ్ నగర్ ఎంపీగా ప్రజలతో సత్సంబంధాలున్న అతి కొద్ది మంది రాజకీయ నాయకులలో ఆయన ఒకరు అని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డగా జైపాల్ రెడ్డి విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గడించారని, అలాంటి మహనీయుని చరిత్ర రాబోయే తరాలకు చాటిచెప్పాని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ , ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, బెక్కరి మధుసూదన్ రెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత , మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత , సిజె బెనహర్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, రాథోడ్ శేఖర్ నాయక్, ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, ఆదివాసీ లంబాడీ నాయకులు తులసి రాం నాయక్, నాయకులు ప్రవీణ్ కుమార్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, పసుల రాజు, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుందాం..

ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ ఎస్.జైపాల్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జి.మధుసూధన్ రెడ్డి, వాకిటి శ్రీహరి గారితో కలిసి స్థానిక జేపీఎన్సీ ఇంజనీరింగ్ కళాశాల లో జరిగిన స్వర్గీయ యస్ జయపాల్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ జైపాల్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలి సారిగా జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించడం మహబూబ్ నగర్ జిల్లా బిడ్డగా గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిన మహనీయుని జయంతి ని గత ప్రభుత్వం విస్మరించింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవశ్యకతను గుర్తించి పలుమార్లు సోనియా గాంధీతోను, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్‌తోను అలాగే నాటి స్పీకర్ మీరా కుమారిని పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి దానిని అమలు చేసేందుకు ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు.తెలంగాణ నా వల్లనే వచ్చింది, తెచ్చిన అనే వ్యక్తి మాత్రం ఏనాడు ఈ విషయాన్ని తెలియజేయరని ఎద్దేవా చేశారు. ఈ జిల్లాలో చేపట్టే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, అలాగే ప్రభుత్వం స్థాపించే కొత్త యూనివర్సిటీలకు స్వర్గీయ యస్ జయపాల్ రెడ్డి పేరును పెట్టాలని కోరారు. జైపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నేడు నెరవేర్చడానికి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.అనంతరం సాహిత్యానికి విశేషంగా కృషి చేస్తున్న ప్రభులింగ శాస్త్రి, కరోనా సమయంలో అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన సామాజిక సేవకులు రమేష్‌కి , స్వర్గీయ జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎన్సీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ రవికుమార్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , అధికార ప్రతినిధి జి.హర్షవర్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ జి.రాజేంధర్ రెడ్డి, బెక్కరి మధుసూదన్ రెడ్డి, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, రాథోడ్ శేఖర్ నాయక్ , సాయి బాబా , లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ అలి, మల్లు నర్సింహారెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, గోవింద్ , రామాంజనేయులు, ప్రముఖ విద్యావేత్త లక్ష్మణ్ గౌడ్, బండ సునీల్ కుమార్, ప్రవీణ్ కుమార్, పసుల రాజు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర అమోఘం : కృష్ణారెడ్డి

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర అమోఘం అని , సిద్ధాంతం విలువలతో కూడిన రాజకీయ నాయకుడిగా దేశ రాజకీయాల్లో పేరు ప్రతిష్టలు కలిగిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి తోటి అల్లుడు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జైపాల్ రెడ్డి 82 వ జయంతి సందర్భంగా మండలంలోని వస్పుల గ్రామంలో వృద్ధులకు ,వికలాంగులకు దుప్పటను పంపిణీ చేశారు. క్రికెట్ పోటీలు నిర్వహించి మొదటి బహుమతి కింద రూ.10,000 రూపాయలు, రెండో బహుమతిగా రూ. 5000 రూపాయలను పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు అందజేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన సేవలు రాష్ట్రంలోనే కాకుండా దేశ ప్రజలు మరువలేరని తెలిపారు. జైపాల్ రెడ్డిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైపాల్‌రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో వస్పుల ఉప సర్పంచ్ ఇస్తారి , బలరాం, రాములు, బరిగల వెంకటయ్య, సంపత్ కుమార్, ఆదాం ,అశోక్, కృష్ణ యాదవ్, ఉస్మాన్, బాలస్వామి, వెంకట్ రెడ్డి ,నిస్సార్, బీరయ్య, జయరాజు తదితరులు పాల్గొన్నారు.





మహిళలల్లో నైపుణ్యతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు



మిడ్జిల్ : గ్రామీణ ప్రాంతాల మహిళలల్లో నైపుణ్యతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ జ్ఞాపకార్థకంగా మండలంలోని వాడియాల గ్రామంలో ఐద్వా మహిళా సంఘం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ అరుణ వాడియాల గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని , ఆమె లేని లోటు కుటుంబానికి, గ్రామానికి కూడా తీరని లోటని అన్నారు. నిరంతరం మహిళా హక్కుల కోసం పోరాటాలు చేశారని, గ్రామంలోనే కాకుండా ఉమ్మడి జిల్లాలో మహిళా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి మహిళలను చైతన్యం చేసిన ఘనత అరుణకు దక్కిందన్నారు. అరుణ మన నుంచి దూరమైన ఆమె చేసిన పనులు నేటికీ స్థిరస్థాయిగా గుర్తిండి పోతాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు వాడియాల కృష్ణయ్య, టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు తిరుపతయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, మధు, గ్రామస్తులు పాండురంగారావు, భీమయ్య, బృంగి మధు, సాదిక్, గిరిధర్ రావు, లక్ష్మణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్, మహిళా సంఘం సభ్యులు భారతమ్మ, నర్మదా, రాధాకృష్ణ, ఆనందు, నరసింహ, అనగల జంగయ్య, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తిరుమలనాథస్వామి ఉత్సవాలు



రాజాపూర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని చోక్కంపేట్ గ్రామంలో సోమవారం ఉమ్మడి దొండ్లపల్లి గ్రామ పంచాయతీలో స్వయంభూ వెలసిన తిరుమలనాథ స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డిని బ్యాండ్ బాజాలతో, బాణసంచా కాలుస్తూ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అభిమన్యు రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు పాడి పంటలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, చల్లగా వర్ధిల్లాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు అభిమన్యు రెడ్డిని శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కృష్ణయ్య సేవ్య నాయక్, లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, ఉప సర్పంచ్ నిలమ్మ గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, వార్డు మెంబెర్స్ మంచాల జ్యోతి, మంచాల కమలమ్మ, బోయ రాజు, యువసేన నాయకులు మంచాల మల్లేష్, శ్రీధర్, యాదగిరి, రాజు, ఆంజనేయులు, పలువురు యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

రాజాపూర్ : మండలంలోని కుచ్చర్కాల్ గ్రామంలో తప్పెట బాలకిష్టమ్మ (68) అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభి మన్యు యువసేన గౌరవ అధ్యక్షులు గంగపురి వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి, కరుణాకర్ గౌడ్, నర్సింలు, యాట రమేష్, మంగలి నరసింహులు, జింకలి గోపాల్, కారూరు చెన్నయ్య, గంగపురి రాజేష్ గౌడ్, గంగపురి హరికృష్ణ గౌడ్, చెక్కల రవికుమార్, చెక్కల శేఖర్, రాఘవేంద్ర, రఘు నంద్, రజనీకాంత్, భీమ్ రాజ్, కటిక శివ, నరేష్, విరాట్ బాలు, శరత్ కుమార్, షాకీర్, అంజి, సమీర్, వినయ్, బన్నీ చిన్న భీమ్ రాజ్, సాయి, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయాల్లో.. 'పరిశుభ్రత డ్రైవ్'

- బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్





మహబూబ్‌నగర్ : బీజేపీ రాష్ట్ర కోశాధికారి పాలమూరు మోదీ బీ. శాంతి కుమార్ మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని కాటన్ మిల్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పరిశుభ్రత డ్రైవ్‌లో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతపరమైన ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలలో పరిశుభ్రత డ్రైవ్‌లను నిర్వహించాలని, పౌరులకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా అలాగే జనవరి 22న అయోధ్యలో రామమందిర శంకుస్థాపనను దృష్టిలో ఉంచుకుని కాటన్ మిల్ ఆలయాన్ని సందర్శించి అక్క డ నేలను శుభ్రపరచడం చేశారు. పాలమూరు మోదీ బీ శాంతికుమార్ ప్రజ లకు ఇలా సందేశాన్ని ఇచ్చారు. "శ్రమదాన్, భగవంతుడు శ్రీరాముని పేరిట. భారత ప్రఖ్యాత ప్రధానమంత్రి, గౌరవనీయులైన ఏనరేంద్రమోదీ జీ పిలుపు మేరకు.. జనవరి 14-22 వరకు తీర్థస్థలాలు , దేవాలయాల వద్ద స్వచ్ఛతా ప్రచారాన్ని చేసు కోవాలని, నేను నా పార్లమెంటరీ నియోజకవర్గంలోని ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రచారంలో శ్రమదాన్ చేశాను" అని అన్నారు. ఈ "గొప్ప ప్రచారానికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జనవరి 22న మన తీర్థ యాత్రలను శుభ్రంగా ఉంచడం ద్వారా రామజ్యోతి వెలిగించడం ద్వారా దీపా వళిని జరుపుకోండి" అని పిలుపు నిచ్చారు. జనవరి 22 తర్వాత మోదీ ప్రతి ష్ఠాపన కార్యక్రమానికి హాజరయ్యే రామ మందిర సందర్శనకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈ నెల 17 బుధవారం మహబూబ్ నగర్ కు చెందిన కందూరు రామిరెడ్డి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఇట్టి శిబిరము బుధవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడునని, శిబిరానికి వచ్చేవారు 50 సంవత్సరాలు పైబడి దృష్టి మందలిచ్చిన వారు రావొచునని, అదేవిధంగా ఆత్మకూర్ ,అమరచింత, నర్వ, చిన్నచింతకుంట, మండల పరిషర గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు వారి యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డ్ ,జిరాక్స్ మరియు కుటుంబ సభ్యుల ఒకరిది ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని కోరారు.

నేడు వికలాంగులకు సదరన్ క్యాంపు బుకింగ్

నవతెలంగాణ-ఆత్మకూర్

వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నందు సదరం క్యాంపు నిర్వహించడం జరుగుతుందని కావున సదరం సర్టిఫికెట్ పొందుటకు శారీరక వికలాంగులు మీ దగ్గరలోనే మీ సేవ దగ్గర కేంద్రాలకు నేడు అనగా 17 బుధవారం సాయంత్రం 4గంటలకు ఆన్‌లైన్‌లో బుకింగ్ ప్రారంభమవుతుంది, కావున సమీప మీసేవ దగ్గరకు వెళ్లి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, మీకు సూచించిన తేదీలలో వనపర్తి జిల్లా ఆసుపత్రి నందు వికలాత్వ నిర్ధారణ పరీక్షకు చేయించుకోవాలని, పరీక్షకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ ఎక్స్రే మరియు మెడికల్ రిపోర్టు తీసుకొని రావాలని జిల్లా మెడికల్ క్యాంపు సూపరిడెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఆన్లైన్ నందు జిల్లా మొత్తము బుకింగ్ ఒకేసారి ఉండడంతో కేవలం కొన్ని నిమిషాలు ఉండడంతో చాలామందికి బుకింగ్ దక్కకపోవడంతో నిరాశ చేస్తున్నారు.

ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజక వర్గ నాయకులు, టిపిసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చేర్మేన్ కేశ%శీ% నాగరాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ముగ్గుల పోటీలు ప్రారంభించి పోటీలు ముగిసిన అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి సింగంపెట గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్ సింగంపెట గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ,రఫీ , ఆనందం,బాలయ్య ప్రశాంత్ ,విష్ణు గౌడ్ ,వినోద్ , రఫిక్ ,మోహన్ , మహేష్ ,రంగన్న ,రఘు రాములు , లూతర్ గ,శ్రీను ఆదాం , మహేశ్వర్ సింగంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలను నియంత్రించిన పోలీసులు



నవ తెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న కోడిపందాల ఆటలను ఆత్మకూర్ పోలీస్ సిబ్బంది నిఘా పెంచి నియంత్రించారు. మండల పరిధిలోని ఆరేపల్లి, మోట్లంపల్లి, గుంటి పల్లి, గ్రామాలలో జోరుగా కోడిపందాల బెట్టింగులు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇట్టి విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి ఆయా గ్రామాలలో తిరుగుతూ నిఘ పెంచారు, అదేవిధంగా పందెం ఆడే వారికి గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో కోడిపందాలను ఆట నియంత్రించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రోశన్నసిబ్బంది తదితరులు ఉన్నారు.

అయోధ్య రామమందిర అక్షితలు గడప గడపకు వితరణ



నవతెలంగాణ- పెబ్బేరు

మునిసిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల, కిష్టారెడ్డి పేట పరిధిలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం,శ్రీ కోదండ రామస్వామి ఆలయం మరియు శ్రీ ఆంజయనేయస్వామి ఆలయానికి ఆదివారం అయోధ్య రామమందిర అక్షితలు చేరాయి..ఆయా దేవాలయ కమిటీ సభ్యులు సోమవారం అక్షితలను వారి పరిధిలోని ప్రతి ఇంటికి అందించి వాటి విశిష్టతను వివరించడం జరిగింది.ఈ నెల ఇరవై రెండవ రోజు జరుగు అయోధ్య రామ మందిర నిర్మాణ ప్రతిష్ట గూర్చి తెలుపుతూ ఆ రోజు ప్రతి ఇంటిలో చేసుకొనే కార్యక్రమలను సభ్యులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలయకమిటి సభ్యులు,వివిధ యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డికి నివాళి..



నవ తెలంగాణ-వెల్దండ

మాజీ కేంద్ర మంత్రి , ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతి పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెల్దండ గ్రామ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్, నారాయణ, ఎర్ర శీను, పుల్లయ్య, నారాయణ, నాగేష్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో (కేవీపీఎస్) కుల వివక్షన పోరాట సమితి ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ శాసనసభ్యులు వాకిటీ శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆత్మకూర్ మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా, ఉప సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ , సీపీఐ(ఎం) ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్.రాజు, కాంగ్రెస్, కేవీపీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలపై ఆశావా హుల దృష్టి...!

నవతెలంగాణ-ఆత్మకూరు

ఈ నెలతో ముగియనున్న సర్పంచులపదవి కాలంలి లిగడువు పెంచాలని కోరినన ప్రస్తుత సర్పంచులలి లిరిజర్వేషన్లపై తొలగని ఉత్కంఠలిఆశావాహుల దృష్టిలి నవతెలంగాణ ఆత్మకూర్ ., రాష్ట్రంలోని వివిధ గ్రామపంచాయతీలలోనీ సర్పంచుల పదవీకాలం ఈనెల జనవరి 31 తో ముదుస్తుంది. అయితే ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ మూడు నెలలు ముందుగానే ఎన్నికల ప్రకటన వెలువడించాల్సి ఉంది, కానీ ఇదివరకు నోటిఫికేషన్ వెలువరించలేదు, గాని వార్డుల వివరాలు గురించి వివరాలు సేకరించింది, ఎన్నికల సంఘం. ఇటీవల శాసనసభ ఎన్నికలు నిర్వహించడం జరిగినది. త్వరలోనే పార్లమెంటు సభ్యుల ఎన్నికలు ఉన్నాయి. అలాగే పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లలో బీసీ రిజర్వేషన్ పై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు బీసీ రిజర్వేషన్ పెంచాలని న్యాయస్థానం ఆశ్రయించడంతో బిసి గణన చేసి రిజర్వేషన్ల వివరాలు తెలపాలని ప్రభుత్వానికి సూచించడం జరిగింది. అయితే ఆట్టి విషయం ఇంకా న్యాయస్థానానికి ప్రభుత్వం తెలియపరచలేదు, ఇదివరకు గత ప్రభుత్వం గత ఎన్నికలలో రెండు సంవత్సరాలు ఇదే రిజర్వేషన్ ఉంటాయని 2019లో చట్టం చేయబడినది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం మారడం న్యాయస్థానం సూచనతో రిజర్వేషన్లు మారే అవకాశం ఉన్నట్లు పలువురు అంచన వేస్తున్నారు.కావున పార్లమెంట్



ఎన్నికలు ఉండటం, ప్రస్తుత ఉన్న సర్పంచ్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పదవి కాలాన్ని పొడిగించాలని కోరారు, ఎందుకనగా గత ఐదేళ్ల కాల పరిమితులు ప్రజలకు సరైన పాలన అందించలేదని, కరోన వచ్చినదని, అదేవిధంగా చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన పనులకు సంబంధించి బిల్లులు రావలసి ఉన్నందున పదవీకాలం పొడిగించాలని కోరారు, అయితే గత ప్రభుత్వం వీరికి సంబంధించిన బిల్లుల డబ్బులను ఇతర మార్గాలకు పంపించినట్లు తెలుస్తోంది.కావున ప్రస్తుత పరిస్థితి దృశ్య ఎన్నికలు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. అందుకు గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కోసం మండల ప్రధాన అధికారుల వివరాలను సేకరించినట్లు సమాచారం. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృశ్య గ్రామాలలో ఇప్పటినుండి ప్రజలను మచ్చిక చేసుకోవడం ,వివిధ సందర్భాలలోకలవడం, పలకరించడం,వంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆకర్షించుకునే పనిలో కొందరు నాయకులు కృషి చేస్తున్నారు. వనపర్తి జిల్లాలో మొత్తం 255 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 79 కొత్తగా గ్రామపంచాయతీలో ఏర్పడినవి, ఆత్మకూర్ అమరచింత ,ఉమ్మడి మండలాల్లో ఆత్మకూరు మండలాల్లో ఆత్మకూరు మండల పరిధిలో 17 గ్రామపంచాయతీ ఉన్నాయి, అమరచింత మండల పరిధిలో 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీరిలో ధర్మపురం, కిష్టం పల్లి ,చంద్ర నాయక్ తండ, చింత రెడ్డి పల్లి ,నూతన గ్రామపంచాయతీలు.వీటిలో ఆత్మకూరు మండల పరిధిలో 30,563 ఓటర్లు, అమర చింత మండల పరిధిలో 21,987 ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం తిరిగి ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టే అవకాశాలున్నాయి. మొత్తం మీద సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో గ్రామాలలో వివిధ రాజకీయ నాయకులు, సర్పంచ్ ఎన్నికలపై ఆశావాహులు దృష్టి పెడుతున్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్థాయి : ప్రజా సంఘాలు









నవతెలంగాణ-వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.కృష్ణయ్య, మహబూబ్బాషా, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంతో పాటు, బొల్లారం, సంగినేనిపల్లి, గోవర్ధనగిరి, గోపాల్దిన్నె గ్రామాలలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, రన్నింగ్, పాటల పోటీలు, ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలను నిర్వహించారు. గోవర్ధనగిరిలో కోకో, జూనియర్ కబడ్డీ, ముగ్గుల పోటీలు సీనియర్ కబడ్డీ రూ.3వేలు, రెండో బహుమతి రూ.2వేలు నగదు, బహుమతులు అందజేశారు. వీపనగండ్ల, గోపాల్‌దిన్నె ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంగినేనిపల్లి ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీటీసీల ఫోరం సంగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, శరీర దారిఢ్యాన్ని పెంచు తాయని, క్రీడలలో యువకులు గెలుపు ఓటమిలో సహజంగా తీసుకోవాలని యువతకు సూచించారు. యువకులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల సీనియర్ నాయకులు నాగిరెడ్డి, నాయకులు వెంకటస్వామి, డీవైఎఫ్ఐ నాయకులు నాగరాజు, వెంకటస్వామి, కుర్మయ్య, సురేష్, శివ, సీఐటీయూ మండల కన్వీనర్ బాలగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వి.కృష్ణయ్య, కార్యదర్శి నిరంజన్, మహిళా సంఘం నాయకురాలు, సీపీఐ(ఎం) నాయకులు మురళి, ఆశన్న, ఈశ్వర్, నవీన్, సీఐటీయూ నాయకులు రామన్ గౌడ్, రాంబాబు గౌడ్, రైతు సంఘం మండల నాయకులు ఖాజా హుస్సేన్, శేఖర్ రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు భాస్కర్, నాయకులు వెంకటయ్య, నరసింహ, చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మదగం శ్రీను, శంకర్ డీవైఎఫ్ఐ నాయకులు కూడెల్లి వెంకటేష్, ఐద్వా నాయకురాలు మేకల పద్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సంక్రాంతి పురస్కరించుకుని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇటి కార్యక్రమంలో కబడ్డీలో గ్రౌండ్ టీం విజేతగా నిలిచింది, వాలీబాల్‌లో అశోక్ టీం మొదటి బహుమతి సాధించింది, వీరికి డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు రాఘవ, అవినాష్, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 28 ఏళ్ల నుంచి అమరచింత పట్టణంలో ప్రతి సంక్రాంతికి ఎట్టి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, వామపక్ష నాయకులు విజేతలకు బహుమతులను అందజేశారు.

మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో అమరవీరులైన అనంతరాములు, అరుణ్‌ల స్మారకంగా సంక్రాంతి క్రీడోత్సవాలను సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో జిల్లా కమిటి పిలుపుమేరకు సోమవారం నిర్వచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, విద్యార్థులకు కబడ్డీ, రన్నింగ్, పాటలు, కప్పగంతుల పోటీలను ఆడించారు. విజేతలుగా నిలిచిన వారికీ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మసత్యం, కాంగ్రెస్ మండల నాయకులు గొల్ల శ్రీనివాసులు, గ్రామ పెద్దల చేత బహుమతులను అందించారు. అనంతరం పలు విషయాలపై సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్‌రాములు మాట్లాడారు. ఆటలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని సూచించారు. అమరులైన వారి ఆశయాలను కాపాడాలని వెల్లడించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, వార్డ్ సభ్యులు తోకల రవి, చెన్నయ్య, నాయకులు విష్ణు, చిరంజీవి, లక్ష్మన్న, గ్రామ నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పానగల్ : తండాలను సమగ్ర అభివృద్ధి చేయాలని స్వప్లాన్ చట్టాన్ని అమలు చేయాలని క్రీడారంగానే ప్రభుత్వ నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాన్‌గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో మంగళవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లాస్థాయి ఆటో పోటీలు కబడ్డీ వాలీబాల్ క్రికెట్ ముగ్గుల పోటీలు ఆటపాటలు సంస్కృతి కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. అక్కడ జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శాంతమ్మ, ఐద్వా మహిళా సంఘం సహాయ కార్యదర్శి సాయిలీల, సంఘం గ్రామ అధ్యక్షురాలు చిట్టెమ్మ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాల్యానాయక్ మాట్లాడుతూ యువకులు చెడు వైపు పోకుండా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడ రంగానికి నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గిరిజన సంస్కృతిని కాపాడాలని రెవిన్యూ గ్రామ పంచాయతీగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమ్ములు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గెలుపు పొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ ఇండో డైరెక్టర్ బిలియన్ నాయక్, గిరిజన సంఘం నాయకులు ఆరు బాలు నాయక్, ఆనంద్ కుమార్, శివ నాయక్, సతీష్, స్కూల్ చైర్మన్ బాబు నాయక్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి : నాగపూర్ మధు

నవతెలంగాణ-కందనూలు

గ్రామాలలో అనేక క్రీడలు ఉన్నాయని వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు నాగపూర్ మధు అన్నారు. మంగళవారం బొందలపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం డీవైఎఫ్ఐ 5వ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు కార్మికులు నిరంతరం సమస్యలతో ఉంటారని వారి మానసిక ఉల్లంఘన కోసం ఇటువంటి క్రీడలు నిర్వహించడం మంచి పరిణామని అన్నారు. మహిళలు నిరంతరం ఇంటి పని వంట పనికి పరిమితం అవుతున్నారని, వారి సమస్యలు పట్టించుకునే పరిస్థితులలో ప్రభుత్వం లేదని ఆయన అన్నారు.

గ్రామాలలో సామాన్య ప్రజానీకం అనేక సమస్యలతో సతమతమవుతున్నదని, ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సీసీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సుభాష్, సురేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కందనూలు క్రీడాకారునికి కాంష్య పతకం

- అభినందనలు తెలిపిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు

నవ తెలంగాణ-కందనూలు

గత నెలలో 21వ తేదీ కామారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు జాతీయస్థాయికి పోటీలకు ఎంపికై దాంట్లో కాంష్య పతకం సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీన బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలో 58వ జాతీయ స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో 18ఏండ్ల బాలుర విభాగంలో లిమోహిత్ చౌదరి ఆరు కిలో మీటర్ల పరుగు పందెంలో కాంష్య పథకాన్ని సాధించారని తెలిపారు.

నాగర్‌కర్నూల్ క్రీడాకారు పథకం సాధించడం పట్ల మోహిత్ చౌదరి కోచ్ సుబ్బారావు జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లి దండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునునుంతల మండల కేంద్రంలో సంక్రాతి పండగ సందర్భంగా స్థానిక శివాలయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ఉమామహేశ్వర స్వామి ప్రభ మహోత్సవంలో పాల్గొన్న అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మండల కమిటీ మరియు స్థానిక సర్పంచ్ కట్ట సరిత అనంత రెడ్డి వారికి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరం సంక్రాంతి పండుగను పరిష్కరించుకొని మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరారు. అలాగే మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సంక్రాతి పండగ సందర్భంగా జరుగుతున్న చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలలో (జాతర) శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గ్రామ దేవాదయ కమిటీ వారికి స్వాగతం పలుకుతూ షాల్వాతో సన్మానించారు. అనంతరం గ్రామ ప్రజలతో సరదాగా కోలాటం వేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీను, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా రావు, గ్రామ అధ్యక్షులు పబ్బుల శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్, స్థానిక నాయకులు గ్రామ దేవాలయ కమిటీ వారికి స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు.



ఆలయ నిర్మాణానికి విరాళం



నవ తెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి అలయనిర్మణానికి గ్రామానికి చెందిన గన్నోజు బాలయ్య చారి లక్ష విరాళం మంగళవారం గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య చారిని గ్రామ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. కామాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ తెలియజేశారు.

నేడు కోడేరుకు మంత్రి జూపల్లి రాక

నవతెలంగాణ-కోడేరు

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడేరు మండల కేంద్రంలో అంతరాష్ట్ర బండలగుడు పోటీలను బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, కోడేరు మండలం మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు విచ్చేస్తున్నారు. కోడేరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంతరాష్ట్ర బండలాగుడు పోటీలకు కోడేరు మండల ప్రజలు కొల్లాపూర్ తాలూకా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని బండలాగుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం (బాబు), ప్రవీణ్ రావు, చలపతిరావు, పోడేండ్ల నాగశేషయ్య, పోడేండ్ల సురేష్, మిద్దె నాగేష్, మిద్దె రామకృష్ణయ్య, ఆది శరత్ బాబు, ఆది కొమ్ము దానయ్య, మిద్దె వెంకటస్వామి, ఆదిరాజు సొప్పరి పెద్ద బాలఫీరు, చామంతి రాజు తిరుపతయ్య ఉన్నారు.

108లో ప్రసవం.. తల్లీ, బిడ్డ క్షేమం

నవతెలంగాణ-తెలకపల్లి



108 అత్యవసర వాహనంలో సిబ్బంది సహకారంతో మహిళ సాధారణ ప్రసవం జరిగి పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది ఈఎంటి గణేష్, పైలట్ రాములు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన శ్రావణికి సోమవారం పురిటి నొప్పులు రావడంతో తెలకపల్లి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి గణేష్, పైలెట్ రాములు వెళ్లి నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్‌లోనార్మల్ డెలివరీ చేసినట్లు వారు తెలిపారు. పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగిందని తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని వారికి ప్రథమ చికిత్స అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులు108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసేవే లక్ష్యంగా అన్నదానం



నవ తెలంగాణ-కోడేరు

ప్రజాసేవే లక్ష్యంగా జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ఆదర్శవంతమైన పనులు చేయాలని ప్రజా సేవే లక్ష్యంగా ప్రతి సంవత్సరం రామలింగేశ్వర స్వామి గట్టు దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎత్తం పాషా బాయ్ తెలిపారు. ఈ సందర్భంగా పాషా భాయ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఎత్తం రామలింగేశ్వర స్వామి గట్టు దగ్గరకు దైవదర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఆకలి దప్పులు తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సేవ చేయాలన్నది నా లక్ష్యమని పాషా బాయ్ అన్నారు. ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో కులమతాలకతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాననీ భవిష్యత్తులో జనసేన ఆధ్వర్యంలో మరిన్ని ఆదర్శవంతమైన పనులు చేసి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

బ్రహ్మోత్సవాలలో రాజకీయల పెత్తనం ఏంటి



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని అన్నారం గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రెండు రోజులపాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఇది ఇలా ఉండగా అక్కడ గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్‌కు చెందినవారు కావడంతో అదే గ్రామంలో ఉన్న కొందరు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేను పిలవడంతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పినట్టు విని వారి ఎద్దుల బండిలో ఎక్కి ఊరేగించడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు జీర్ణించుకోలేక ఊరిలో బ్రహ్మోత్సవాల విషయంలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలు రాజకీయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాలు అన్నప్పుడు గ్రామంలో అందరికీ సమానమే కానీ కావాలని కాంగ్రెస్‌కు చెందిన కొందరు రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనాప్పటికీ అన్నారం గ్రామంలో రెండు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం



నవతెలంగాణ-వెల్దండ

దేశ రక్షణలో ఒక భాగస్వాములుగా పనిచేస్తున్న ఆర్మీ జవాన్లకు వెల్దండ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో , కొట్ర గ్రామంలో సోమవారం ఆర్మీ డే సందర్భంగా సన్మాన నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్లకు, వారి తల్లిదండ్రులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ , సింగిల్ డైరెక్టర్ మట్టం వెంకటయ్య గౌడ్ , వెంకట్ రెడ్డి, పురుషోత్తం , చంద్రుడు , అల్లాజి తదితరులు ఉన్నారు.

ఈదమ్మ మందాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



వెల్దండ : మండల పరిధిలోని చెర్కూరు గ్రామంలో వెలిసిన ఈదమ్మ మాంధాత ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్‌లు హాజరై అమ్మవారికి గ్రామ సర్పంచ్ రేవతి రాజశేఖర్‌తో కలిసి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ గ్రామ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, సర్పంచ్ పత్యా నాయక్, వెంకటయ్య శ్రీనివాస్ గౌడ్, శేఖర్, చంద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

వార్తలను నిష్పక్షపాతంగా ప్రచురిస్తున్న పత్రిక నవతెలంగాణ : మంత్రి జూపల్లి



పెద్దకొత్తపల్లి : మన సమాజంలో జరుగుతున్న అనేక విషయాలను నీతి నిజాయితీగా ముక్కుసూటిగా నిష్పక్షపాతంగా ధైర్యంగా వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తున్న పత్రిక నవతెలంగాణ అని ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు మల్లు రవి, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాసులు, సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి హై స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన రైతు సంబరాల సందర్భంలో 2024 సంవత్సరపు నవతెలంగాణ పత్రికను ఆవిష్కరించారు. మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, సీపీఐ సీనియర్ నాయకులు రామకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, ఎంపీటీసీలు రవికుమార్ ఆంజనేయులు, శశికళ, శివశంకర్, సర్పంచులు సత్యం, నాగమ్మ కురుమయ్య, రామ్‌లాల్ నాయక్, వార్డు సభ్యులు రాగుల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, మహేష్ ఆచారి, మల్లేష్ గౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆటల పోటీలు నిర్వహించాలి : మంత్రి

- విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఉగాది పండుగకు పల్లెలకు సంబంధించిన ఆటల పోటీలను యువకుల నుంచి వృద్ధుల వరకు నిర్వహించాలని దానికి అవు ఖర్చులు మొత్తం తాను భరిస్తానని ఎక్సైజ్ మరియు పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రతి జీవికి ఆరోగ్యంతో పాటు శారీరక దారుణ కూడా అవసరం అని అన్నారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నిలబెట్టుకుంటామని. గత ప్రభుత్వాలు లాగా మాటల ప్రభుత్వం కాదని. కాంగ్రెస్





పార్టీ చేతల ప్రభుత్వమని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రైతు సంఘం నాయకులు ఏర్పాటు చేసిన రైతు సంబరాలకు ముఖ్య అతిథులుగా ఎక్సైజ్, మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బండలాగు పోటీలో గెలుపొందిన వృషభ రాజుల యజమానులకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి గద్వాల జిల్లా ధర్మవరం గ్రామానికి చెందిన చంద్రన్న జతకు రూ.50వేలు, రెండో నాగర్‌కర్నూల్ జిల్లా రాయవరం గ్రామానికి చెందిన రెడ్డి జతకు రూ.40వేలు, మూడో బహుమతి గద్వాల జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన అజయ్‌కు రూ.30వేలు, నాలుగో బహుమతి గద్వాల జిల్లా మందకల్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ రాములు జతకు రూ.20వేలు, ఐదో బహుమతి కర్నూలు జిల్లా పెనుగొండ గ్రామానికి చెందిన జానకిరాముడు జతకు రూ.10వేలు అందజేశారు. అదేవిధంగా ప్రోత్సాహక బహుమతులుగా రూ.5వేలు రెండు జతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాసులు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, రామ్‌లాల్ నాయక్, మానస విష్ణువర్ధన్ రెడ్డి, వి.సత్యం, నాగమ్మ కురుమయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, సింగల్ విండో డైరెక్టర్ అధ్యక్షులు శ్రీనివాసులు, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్ర యాదవ్, సీపీఐ సీనియర్ నేత కందాల రామకృష్ణ, ఎంపీటీసీలు రవికుమార్, ఎంపీటీసీ శశికళ శివశంకర్, ఆంజనేయులు, కాజా సింగల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ మాధవి అశోక్, వార్డ్ మెంబర్స్ మహేష్ ఆచారి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, డబ్బా ఎల్లయ్య, మల్లేష్ గౌడ్, కొల్లాపూర్ తాలూకా ఐఎన్టీఈసీ జంగయ్య ఆచారి, విద్యా కమిటీ చైర్మన్ కూర మల్లయ్య, అవగారి లక్ష్మయ్య, తగిలి బాలస్వామి, పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, రైతు సంబరాల్లో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడి భవన నిర్మాణ పనుల తనిఖీ

నవతెలంగాణ-పదర

పదర మండలం, పదర గ్రామం చెంచు కాలనీలో నిర్మాణం జరుగుతున్న అంగన్వాడి భవన పనులను మంగళవారం అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. అంతేకాక చెంచులకు గత 1994లో ప్రభుత్వం ద్వారా కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇచ్చినట్లు గత తహసిల్దారు ఆదేశాలు ఉన్నట్లు గ్రామానికి చెందిన చెంచు రైతులు అడిషనల్ కలెక్టర్ విన్నవించడంతో ఇట్టి విషయంలో స్థానిక ఆర్డిఓతో మాట్లాడి గతంలో ఇచ్చిన పట్టా భూములను అన్యాక్రాంతం అయినచో తిరిగి చెంచు రైతులకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అంతేకాకుండా విద్యావంతులైన చెంచు యువకులకు ఉచిత భోజనం వసతితో స్వయం ఉపాధి నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అర్హత కలిగినటువంటి చెంచు యువకుల జాబితా తయారు చేయాలని సంబంధిత పంచాయత్ కార్యదర్శి ప్రవీణ్‌ని ఆదేశించారు. తర్వాత చెంచు సామాజిక వర్గానికి చెందిన వారు అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ శాలువాతో సన్మానించడం జరిగింది అడిషనల్ కలెక్టర్ వెంట డీఎల్‌పీఓ కే.వెంకటయ్య,



ఎంపీఓ నరసింహులు, స్థానిక సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఆదివాసి సంఘం అధ్యక్షులు దాసరి ఎల్లయ్య, గ్రామానికి చెందిన చెంచు యువకులు మహిళలు ఉన్నారు, డివిజన్ పరిధిలో జరుగుతున్న అంగన్వాడి భవన నిర్మాణములను పరిశీలించి వెంటనే బిల్లుల చెల్లించుటకు సంబంధిత ఏఈకు ఆదేశాలు ఇచ్చారు.

గగ్గలపల్లిలో ఎడ్ల బండ్ల పోటీలు

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూలు జిల్లా మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో (గానుగలు) ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించాము. ఇట్టి కార్యక్రమం గ్రామ పంచాయతీ మరియు ఆంజనేయ దేవాలయ కమిటీ సభ్యులు.అందరం కలసి నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా చాపల సాయిలు, వెంకటయ్య వీళ్ళు మాకు చాలా సహకరించారు.ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చాము. మొదటి బహుమతి పదివేల రూపాయలు చాపల సాయిలు గెలుపొందారు. రెండవ బహుమతి 5000 రూపాయలు పోల్దాసు చిన్ననాగులు, మూడవ బహుమతి 2500 వేముల నాగ మల్లేష్ గెలుచుకున్నారు.ఇట్టి కార్యక్రమం ముందుండి నడిపించింది.సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, ఎల్లకొండ చంద్రయ్య ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ పోల్దాస్ రాములు, దొడ్ల శ్రీనివాసులు రెడ్డి, అవుట జయ కృష్ణ, కారోబర్ రాము, మరియు గ్రామంలో ఉండే నాయకులు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బండ్ల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

- అలరించిన ఎడ్ల బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో మకర సంక్రాంతి, కనుమ పర్వదిన వేడుకలను , సోమవారం, మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి బొమ్మలతో సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలో గ్రామ దేవత ఈదమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని కారువంగా, జమిస్తాపూర్, రాకొండ, గట్టునెల్లికుదురు, గడ్డంపల్లి, గౌరెడ్డిపల్లి , నడిగడ్డ, పెద్దూరు,వట్టిపల్లి పెద్దపల్లి, చిన్నముద్దనూరు, బొప్పల్లి, రాకొండ, పర్వతాపూర్, అనంతసాగర్ తదితర గ్రామాలలో గ్రామ దేవతల ఆలయ ప్రాంగణాల చుట్టూ ఎడ్ల బండ్లు కట్టి ఊరేగింపు నిర్వహించారు. గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

తాడూరు : ఘనంగా మకర సంక్రాంతి ఉత్సవాలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సంక్రాంతి ఎద్దులను ఘనంగా అలంకరించి వేడుకలను ఎద్దుల బండితో వాహనాలతో ఊరు చుట్టూ తిరుగుతూ ఘనంగా నిర్వహించారు సందర్భంగా గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఒకరినొకరు ప్రేమ



ఆపేయాలతో పలకరించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అక్కడక్కడ ఎద్దుల బండ్లు కింద పడకడం వలన ప్రజలు భయాందోళనలకు గురి అయ్యారు కానీ ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు సంక్రాంతి పండుగ వేళా ఎలాంటి అపసదులు జరగకూడదని దేవుని మొరపెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్మ శ్రీనివాసులు జెడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి ఎంపిటిసి చందా రేణుక మల్లయ్య బి ఎంపీ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

వంగూరు : మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో మండల స్థాయి వృషభ రాజుల బల ప్రదర్శనలు ఈనెల 15న సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎద్దుల బండరాయి





లాగే పోటీలను గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండరాయి లాగుటలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి గున్న రమణారెడ్డి మొదటి బహుమతి దాత రూ.20,116 రెండవ బహుమతి దాత వైస్ ఎంపీపీ సంధ్య నరసింహారెడ్డి రూ.12,116, మూడవ బహుమతి దాత చర్క చంద్రమౌళి అందించారు. ఇట్టి బహుమతులను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాలుగు మూలల నుండి వచ్చిన ఎద్దుల పోటీదారులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సోమవారం, మంగళవారాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గులతో ఇళ్లముంగిళ్లను ఆలకంరించారు. పిండివంటలు, పుల్గం వండుకొని సాయంత్రం వేళల్లో స్థానిక గ్రామాల్లోని దేవాలయాలను సందర్శించారు. రైతులు తమ ఎండ్లబండ్లను, ట్రాక్టర్లను రంగులతో అలంకరించి దేవాలయాల చుట్టూ తిప్పారు. అదే విధంగా చిన్నారులు, యువకులు పతంగులు ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో నరసన్నగుట్టపై బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా తిమ్మాజీపేట మండల కేంద్రంలో స్థానిక దేవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. కనుమ పండుగను పురస్కరించుకొని మంగళవారం ఉదయం మద్యం, మాంసం విక్రయాలు జోరందుకున్నాయి.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-వంగూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని వంగూరు గేట్ మల్లు అనంతరాములు కాలనీలో సోమవారం కాలనీవాసులు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో మహిళలు బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య మాట్లాడుతూ కాలనీలో ముగ్గుల పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు.మండలంలో కాలనీ మహిళలు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గండికోట లక్ష్మణ్, గండికోట పెద్ద అంజయ్య, గండికోట అంజయ్య, గండికోట రామస్వామి, గండికోట లక్ష్మణ్, గండికోట శ్రీనివాస్, శేఖర్, కుమారస్వామి, మల్లేష్ యాదవ్, రంజిత్ కుమార్, ఎడ్ల శేఖర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని జొన్నలబోగుడ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామంలో ఉన్న కాంగ్రెస్ యువ నాయకులు, గ్రామ మాజీ ఎంపీటీసీలు ఆర్.బద్య నాయక్, ఏ.ధర్మేందర్, మాజీ సర్పంచ్ కురుమూర్తి అధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు దండు నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ మాధవి అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, ప్రస్తుత పెద్దకొత్తపల్లి ఎంపీటీసీ శశికల శివ ప్రత్యేక అతిథులుగా పాల్గొని గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీలో విజయం సాధించిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.2016, రెండో బహుమతి రూ.1016, మూడో బహుమతి రూ.516 అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు.

వెల్దండ : మండల పరిధిలోని కొట్ర గ్రామంలో సోమవారం కొట్ర గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు బహుమతులు అందజేశారు. గ్రామ సేవ సమితి ఆధ్వర్యంలో కొట్ర గ్రామపంచాయతీ, కోట మైసమ్మ గుడి ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో కొట్ర గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి శశికళకు మొదటి బహుమతి రూ.5016, రెండో బహుమతి నందినికి రూ.2016, మూడో బహుమతి భూదేవి రూ.1516 నగదుతో పాటు షీల్డ్‌లు పొనుగోటి రవీందర్ రావు గ్రామస్తులతోపాటు అందజేశారు. కార్యక్రమం లోని సేవా సమితి సభ్యులు నాగరాజు గౌడ్, మల్లేష్, రవీందర్ యాదవ్, వెంకట య్య, అర్జున్, లక్ష్మయ్య హరిప్రసాద్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గోదాదేవి కళ్యాణం..

- భక్తులకు అన్నప్రసాద పంపిణీ

నవ తెలంగాణ-కందనూలు

గోదాదేవి అమ్మవారు ప్రత్యేకంగా 30రోజుల పాటు పశురాలతో స్వామి వారిని కొలుస్తూ ధనుర్మాస వ్రతాన్ని ఆచరించడంతో, ఆవ్రతం యొక్క సంపూర్ణ ధనుర్మాస ఫలితాన్ని పొందుటకు భక్తులు గోదాదేవి రంగనాయక స్వామివారి కళ్యాణం నిర్వహిస్తారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం అభిజిత్ లగ్నంలో గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా వేదమంత్రోచరణల మధ్య నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. 18మంది దంపతులు కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సామూహికంగా నిర్వహించిన గోదాదేవి కళ్యాణ కార్యక్రమంలో వేదమూర్తులైన బ్రాహ్మణ అర్చక బృందం గోదాదేవి కళ్యాణ క్రతువులో విశ్వక్సేన ఆరాధన, పుణ్యావాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీత ధారణ, మధుపర్కం, కన్యాదానం, మాంగల్య ధారణ, మాలమార్పిడి, తలంబ్రాలు, వారణం మాయూరం, భక్తులకు వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాద గోష్టి తలంబ్రాల వితరణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. రామాలయ అన్న ప్రసాదకమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 500 మంది పైగా స్వీకరించారు.రామాలయ భజన మండలి సభ్యులు, సత్యసాయి సభ్యులు భక్తిశ్రద్ధలతో భజనలు, కీర్తనలు చేసారు. గోదాదేవి అలంకరణలో చిన్నారి బూర్గుల మహతి చేసిన సాంస్కృతిక డాన్స్ భక్తులతను అలరించాయి. కార్యక్రమంలో అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, కే.గోపాలచార్యులు, గోమటం మురళీమోనాచార్యులు, చక్రవర్తి, రాఘవాచార్యులు, శేషాచార్యులు, గోపికృష్ణ, మధుకర్, మాడభూషి అజయ్ కుమార్, నరసింహ మూర్తి, కే.శ్రీనివాసాచార్యులు, కరుణశ్రీ, పద్మావతి, రామాలయ అన్న ప్రసాద కమిటీ సభ్యులు అర్థం రవీందర్, టి.మల్లేష్, టి.యాదగిరి, నంద కిషోర్, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన ..
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,బండ్ల రాజశేఖర్ రెడ్డి,బిజ్వారం వై. శ్రీనివాస్ రెడ్డి,పెద్దపల్లి అల్వాల్ రాజశేఖర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో పాటుగా పూలబొకే ను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారితో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు,ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అందజేస్తూ..జిల్లాను అగ్రగామిలో నిలిపేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

నేటి నుంచి కృష్ణా బ్రిడ్జిపై నుంచి ..
45 రోజులుగా వాహనాల రాకపోకలు బంద్ : ఎస్పీ

నారాయణపేటటౌన్/ మరికల్ : నారాయణపేట జిల్లాలోనీ కృష్ణా బ్రిడ్జీ నుంచి రాయచూర్‌కు వెళ్లే వాహనాలను పూర్తిగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి 45 రోజుల వరకు బంద్ చేయడం జరుగుతుందని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ (బ్రిడ్జీ) వంతెనను కర్ణాటక ప్రభుత్వం మరమ్మతులు చేయు సందర్భంగా ఎన్ హెచ్-167 రహదారిని బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. కృష్ణా, మక్తల్, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు అవ గాహన నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగు తుందని, రైచూర్ కి వెళ్ళే వారు మరికల్ సబ్ స్టేషన్ నుంచి చిత్తనూరు, అమరచింత జూరాల డ్యాం, గద్వాల్ మీదుగా కేటీ దొడ్డి రాయచూర్‌కు దారి మళ్లించడం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

సంక్షేమ పథకాలను రూపొందించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష



ధన్వాడ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాల విజయాలను రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో నీతి ఆయోగ్ కార్యక్రమం కింద నర్వ మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్వ మండలంలో ప్రతి శాఖ వారి విజయాలపై డాక్యుమెంటేషన్ రూపొందించాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలు నర్వ మండలంలో సక్సెస్ స్టోరీస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు, పామాయిల్ తోటలు, వెటర్నరీ వ్యాక్సినేషన్, హార్టికల్చర్, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, న్యూట్రిషన్ పంపిణీ, ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలను సూచిస్తూ సక్సెస్ స్టోరీస్ పంపాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్ డీఏ గోపాల్ నాయక్, డీ ఏఓ జాన్ సుధాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తనూరు ఇథనాల ..
కంపెనీని రద్దు చేయాలి : కేఎన్‌పీఎస్

- మండలంలో గ్రామాల వారీగా కరపత్రాల పంపిణీ



మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని చిత్తనూరు గ్రామ స్టేజి వద్ద వెలసిన ఇత్తనాలు కంపెనీని వెంటనే రద్దు చేయాలంటూ మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని ప్రజలకు కరపత్రాలను కే. ఎన్. పీ ఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు ఆ సంఘం నాయకులు చంద్రశేఖర్ తెలిపారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఇథనాల పాలసీని వ్యతిరే కించా లన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 10 ఇథనాల కంపెనీలను రద్దు చేయాలన్నారు. మహమ్మద్ ఖాసీం మృతికి కారకులైన నారాయణపేట డీఎస్పీ సత్యనారాయణ మరో ఇద్దరు అధికారులను హత్యా నేరం కింద కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లాఠీ చార్జిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందు తూ మృతి చెందిన ఖాసీం కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఎన్నికల కోడ్ సైతం ఉల్లంఘించి చట్ట వ్యతిరేకంగా లాఠీచార్జీ బాధిత రైతులు, మహిళలు, యువకులను గాయపరచడమే కా కుండా 79 మందిని అక్రమంగా అరెస్టు చేసి రోజుల తర బడి భౌతిక మానసిక హింసలకు పాల్పడిన నారాయణపేట డీఎస్పీ సత్యనారాయణ, మరో ఇద్దరు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. చిత్తనూరు ఇథనాల కంపె నీని బాధిత గ్రామాల రైతులు పోరాట కమిటీ ప్రతి నిధులు మొత్తం 79 మందిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. అక్టోబర్ 22న పోలీసులు జరిపిన లాఠీచార్జీ పై , చిత్తనూరు ఏ క్లాస్‌పూర్ జిన్నారం గ్రామాల ప్రజలపై జరిగిన పోలీసుల చిత్రహింసల పై సిట్టింగ్ జడ్జీ చేత జ్యుడీషియల్ విచారణ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్లపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 15 సంఘాల ద్వారా న్యాయం చేయా లంటూ పోరాటాలను కొనసాగిస్తున్నామన్నారు. నారా యణపేట జిల్లాలోని ప్రతి గ్రామంలో చిత్తనూరు ఇథనాల వ్యతిరేక పోరాటంలో ప్రాణాలర్పించిన మహమ్మద్ ఖాసింసాబ్‌ను స్మరిం చుకుందాం కాలుష్య కారక ఇథనాల కంపెనీని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామంటూ కరపత్రాలను విడు దల చేసి పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కరపత్రాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

వికాస్ వేదిక ఆధ్వర్యంలో..
ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు



మరికల్ : వికాస వేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సోమవారం ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 80 మంది పాల్గొన్నారు. గెలుపొందిన వారికి సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి లంకాల కార్తీక్ రూ.5016, రెండవ బహుమతి పల్లె గడ్డ రవి రూ. 3016, మూడవ బహుమతి నివాసి బోయశ్రీకాంత్ రూ.2016లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. సూర్య ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్, ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య, కేటీ ఆర్, ఎల్ రాములు, జిల్లా వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి, ఎంపీటీసీ సీమ గోపాల్, ఎంపీటీసీ సుజాత శ్రీనివాసులు, కో ఆప్షన్ నెంబర్ మతిన్, పోటీలో పాల్గొన్న ట్రాక్టర్ యజమానులు, దండు ముగులప్ప, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మరికల్ వికాస వేదిక అధ్యక్షులు కాటే కొండ ఆంజనేయులు, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , వికాస వేదిక కార్యవర్గ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్ట్‌ల అందజేత

మరికల్ : వివేకానంద జయంతిని పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంటు క్రీడాకా రులకు మరికల్ సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టీ షర్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ యువక మండలి అధ్యక్షులు పెంట మీద కిరణ్ కుమార్, మాజీ యువకు మండల అధ్యక్షులు జే మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం చైర్మన్ గొల్ల కృష్ణయ్య, నాయకులు హరీష్ కుమార్, జీ. రాజు, రామ కృష్ణారెడ్డి, రాఘవేంద్ర, జంగిడి ఆంజనేయులు, చెన్నయ్య, బొంత మొగులయ్య, రామకృష్ణ, సూర్య ప్రకాష్‌లతో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నీ ప్రారంభం

మరికల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని జిన్నారంలో మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కీడాకారులకు క్రీడా టీ షర్టులను అందజేశారు. అనంతరంఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి గ్రామానికి చెందిన దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 5 వేలు, కప్పు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో జేపీఎల్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ఈ క్రీడలను సంక్రాంతి పండుగ రోజున నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జే పీఎల్, గ్రామ యువకులు, క్రీడాకారులు రమేష్ కుమార్, చంద్రశేఖర్ ,రవి, లక్ష్మణ్ ,రాజేష్ ,బంటి, శివకుమార్, కిట్టు, రాకేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామసభ

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్‌లో బుధవారం ఉదయం 9 గంటల 30గంటలకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ఉప సర్పంచ్ ఇబాదుల్ రహమాన్ తోపాటు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్స్ , మహిళా సంఘం సమాఖ్య సభ్యులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెట్లు , గ్రామ యువకులు, ప్రజలు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

నూతన ఈవోకు ఘన సన్మానం



ఊరుకొండ : ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నూతన ఈవోగా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టిన సత్య చంద్రారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈవో ను కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వీరస్వామి, అమరచింతల శ్రీనివాసులు, దుబ్బ మల్లేష్, కాయితి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సంక్రాంతి సంబురాలు వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని.. అన్ని గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి భోగి, సంక్రాంతి , కనుమ పండుగలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మాదారం గ్రామంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మన్నెం మాధవి రవీందర్ రెడ్డి దంపతులు తమ నివాసంలో పాలు పొంగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గిరకబండ్ల పోటీలు ప్రారంభం

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు



గట్టు : మండలం బల్గేర గ్రామంలో సంక్రాంతి పండుగ కనుమ సందర్భంగా గిరకబండ్ల పోటీ లను గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షు డు బాసు హనుమంతు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని పండుగలు వచ్చిన వాతావరణం ఏర్పడుతుందనిఅన్నారు. అందరు కలిసిమెలిసి ఉండి ప్రశాంతంగా ఉండవని జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని రైతులు, యువకులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



కోళ్లపందెం స్థావరంపై ..
టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

ఊట్కూర్ : కోళ్ల పందెం స్థవరం పై ట్రాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించిన సంఘటన మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై గోకరి తెలిపిన వివరాల ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో ఏడుగురు వ్యక్తులు డబ్బులు పందం పెట్టుకొని కోడిపందాలు ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి ఐదు కోడి పుంజులను, 06 సెల్ ఫోన్లను, రెండు బైకులను, రూ.2360/- స్వాధీనం చేసుకుని వారిపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



ఘనంగా సంక్రాంతి

అలంపూర్ : అలంపూరు మండలంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను పూలతో అలంకరించి సం క్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మొదటిరోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూటవ రోజు కనుమ పండుగలను నిర్వహించుకున్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం
- ఎల్కోటి జనార్దన్ రెడ్డి
- విజేతలకు బహుమతుల ప్రదానం



ఊట్కూర్ : క్రీడలతోనే మానసికోల్లాసం అని మండల కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని తిప్రస్ పల్లి గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి పొందిన సత్యనారాయణ టీంకు సత్యనారాయణ రామకృష్ణ పదివేల రూపాయలు అందజేశారు. ఎల్కోటి జనార్దన్ రెడ్డి గెలిచిన రెండో మురళీధర్ గౌడ్ టీంకు రూ. 5000 అందజేశారు. బహుమతులతో పాటు కప్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పాటల పోటీలు నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికీ క్రీడాల ప్రముఖ్యత తెలుస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్ , రామకృష్ణలతో పాటు స్థానిక నాయకులు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే



ఊట్కూర్ : మక్తల్ పట్టణంకు చెందిన బుడగ జంగం సి రు వాటి రామలింగం గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు పిలిపించుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థిక సాయం అంద జేశారు. రామలింగంకు ఇద్దరు కూ తుర్లు , ఇద్దరు కుమారులు , భార్య ఉన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ కుటుంబ స భ్యులు అధైర్య పడొద్దని , మీకు నేనున్నానని ధైర్యం ఇచ్చా రు. కుటుం బంలో ఒకరికీ అటెండర్ ఉద్యోగం వచ్చే టట్లు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజ్వార్‌లో గోమాత పూజ

ఊట్కూర్ : తిరుమల తిరపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని రామాలయంలో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రచారకులు డి.కృష్ణయ్య మాట్లాడుతూ గోమాత యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గోపూజ చేస్తే ఆరోగ్యం,సకల సంపదలు చేకూరుతాయన్నారు. ఈ పూజ చేయడం వల్ల అన్ని పాపాలూ తొలగిపోతాయన్నారు.ఆవు చుట్టు ప్రదక్షణ చేస్తే 33 కోట్ల దేవతలకు ప్రదక్షణ చేసినట్లు అన్నారు.అలాంటి గోమాతను రక్షించి,పూజించడం వల్ల అప్పులు తొలగిపోతాయన్నారు.ఆవు ఇంటిలో ఉంటే వాస్తుదోషం పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి వేణుగోపాల్ చారి,గ్రామస్తులు సుధాకర్ రెడ్డి,హెచ్.నర్సింహా, దత్తప్ప , వెంకప్ప గౌడ్,శివా రెడ్డి,శ్రీనివాస్, ఓంకార్, తిమ్మప్ప,రామలింగం గౌడ్,కిష్టప్ప,దరిమిది నర్సింహా, అశోక్, రామాంజనేయులు,కుసుమ కుమారి, మాణిక్యమ్మ, పార్వతమ్మ, రాధమ్మ, కిరణ్ బేడీ, కుర్మమ్మ, భాగ్యమ్మ,రాధిక,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు..
- అభయుడి ఆలయంలో ప్రత్యేక పూజలు
- స్వీట్లు పండ్లు పంపిణీ



ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న జన హృదయ నేత.. ఊరుకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు , డీఎస్ఆర్ యువసేన సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో ఊరుకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు.. పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మాట్లా డుతూ.. ఊరుకొండ మండలంలో ఆపదలో ఉన్న వారికి ఆపద్బా ంధవుడిగా మాదారం సర్పంచ్ సహాయ సహకారాలు అంది స్తున్నారని అన్నారు. జననేత మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మం డల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎస్ఆర్ యువ సేన ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్ర ంలో ఘనంగా నిర్వహించారు. ధ్యాప నిఖిల్ రెడ్డి ఆయురా రోగ్యాలతో.. సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్లు జీవించాలని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వమి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. కష్టాల్లో ఉన్నానంటూ ఆయన దగ్గరకు ఎవరు వెళ్లిన కాదనకుండా తన వంతుగా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన నిఖిల్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రార్థించారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నా యకులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

